నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

బుధవారం 13 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 13, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు : 8
PAGES

# ధాన్యం ఉత్పత్తిలో మనమే టాప్



## రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా

తొమ్మిదిన్నరేండ్లలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

అందుబాటులోకి పుష్కలంగా సాగునీటి వనరులు.. 24 గంటల విద్యుత్



నల్లగొండ పట్టణంలోని ఐకేపీ కేంద్రంలో ధాన్యం లోడ్ చేస్తున్న కూలీలు(ఫైల్)

మధ్య పేజీల్లో..

నాడు కరువు నేలలో నేడు సిరుల పంటలు

13.54లక్షల ఎకరాలకు పెరిగిన వరి సాగు

ఉమ్మడి జిల్లాలో 33.85లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి

వలస జిల్లాకే వలసొచ్చేలా గణనీయమైన వృద్ధి

సమైక్య పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువు ప్రాంతంగా ముద్ర పడింది. వనరులు ఉన్నా పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబాటుకు గురైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. నాగార్జునసాగర్ ఆయకట్టుకు కృష్ణాజలాల్లో నిక్కచ్చిగా నీటి వాటాను వినియోగిస్తూ రెండు పంటలకు సాగునీరు అందించడం మొదలైంది. మిషన్ కాకతీయతో చిన్ననీటి వనరులను పటిష్ట పర్చడంతో భూగర్భ జలాలు సమృద్ధిగా అందుబాటులోకి వచ్చాయి. వీటికి తోడు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు వచ్చాయి. రైతు బంధు పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం అందింది. 24 గంటల కరెంట్ సరఫరాతో ఏటికేడు సాగు విస్తీర్ణం పెరిగింది. ఉమ్మడి జిల్లాలో 2014 వానకాలంలో వరిసాగు 4.44లక్షల ఎకరాల్లో ఉండగా ఈ ఏడాది వానకాలం 13.54లక్షల ఎకరాలకు చేరింది. నాడు 12.11లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగా, ప్రస్తుతం 33.85లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. తొమ్మిదిన్నరేండ్లలో రాష్ట్రంలోనే ఉమ్మడి నల్లగొండ ధాన్యాగారంగా మారింది. ఫలితంగా పల్లెల్లో ఆర్థిక వనరులు పెరిగాయి.

*– నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ)*

# ఫుట్‌బాల్‌లో చండూరు జట్టు విజయం

ముగిసిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా పోటీలు

8లో..

వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేత

రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. నాలుగు రోజులపాటు కబడ్డీ, వాలీబాల్, పుట్‌బాల్, బాల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, క్యారమ్, చెస్ పోటీలు జరుగగా మంగళవారం ఫైనల్స్ నిర్వహించారు. పుట్‌బాల్ అండర్–17 విభాగంలో చండూరు జట్టు విజయం సాధించింది. వివిధ క్రీడల్లో ఇతర జిల్లాల జట్లు గెలు పొందాయి. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతు జెండగే హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

*– రాజాపేట, డిసెంబర్ 12*



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న కలెక్టర్ హనుమంతు జెండగే

# ఈ సారికి అవే ₹5వేలు

పాత పద్ధతిలోనే రైతు బంధు



యాసంగి పెట్టుబడి సాయం పంపిణీ షురూ

రైతుల ఖాతాల్లో జమకు ప్రభుత్వం నిర్ణయం

తక్కువ భూమి గల రైతుల నుంచి మొదలు

వచ్చే వానకాలం నుంచి అదనపు పెంపు?

7లో..

# పక్కాగా 'పది' ప్రణాళిక

టెన్త్‌లో వంద శాతం ఫలితాలే లక్ష్యంగా విద్యాశాఖ కసరత్తు

నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసేలా కార్యాచరణ

ప్రతిరోజూ స్పెషల్ క్లాసులు

చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

పదో తరగతిలో వంద శాతం ఫలితాలే లక్ష్యంగా విద్యాశాఖ కార్యాచరణ చేపడుతున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసేలా ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యా శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే స్కూళ్లలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.45 నుంచి 5.45 గంటల వరకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎస్ఏ -1లో వచ్చిన మార్కుల ఆధారంగా వారికి పాఠ్యాంశాల్లో మెళకువలు చెప్తున్నారు. జనవరి నుంచి పాఠాలను పునఃశ్చరణ చేయడంతోపాటు ఎప్పటికప్పుడు గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు.

*– సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 12*



ఆత్మకూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

5లో..